



RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0



ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :305 సంపాదకులు: కలిచేటి వెంకయ్య గురువారం 1 అక్టోబర్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad


# మోదీ-ట్రంప్ ఫోన్ కాల్..

## వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు



వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ

ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి

ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ

సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక మైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీ క్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగ స్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేత లు అంగీకరించినట్లు తెలి పారు. ప్రాంతీయ, అంత ర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచు కున్నారు.

మిగతా 2లో...

# భారత్‌లోని ప్రతి ముస్లిం పూర్వీకులు రాముడు, కృష్ణుడే..

రాందేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు

భారత్‌లోని ముస్లింలంతా మతం మారినవారేనన్న బాబా రాందేవ్

రాముడు, కృష్ణుడు వారి పూర్వీకులేనని సంచలన వ్యాఖ్యలు

ఒవైసీ వ్యాఖ్యలపై స్పందిస్తూ రాందేవ్ ఈ వ్యాఖ్యలు చేశారు

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కూడా ఖండించిన యోగా గురు



**న్యూఢిల్లీ:** యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలోని ముస్లింలందరూ మతం మారినవారేనని, శ్రీరాముడు, శ్రీకృష్ణులను తమ పూర్వీకులుగా గుర్తించాలని వ్యాఖ్యానించారు. బుధవారం మధురలో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా ముస్లింలకు స్వతంత్ర రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆశించడం లేదని, వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయంటూ మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై రాందేవ్ స్పందించారు.

మిగతా 2లో...

# రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్..

## రబీ పంటల మద్దతు ధర పెంపు

రబీ పంటల ఎంఎస్‌పీ పెంపునకు కేంద్రం ఆమోదం

కుసుమకు అత్యధికంగా రూ.675 పెంపు

ఆవాలకు రూ.413, గోధుమకు రూ.25 చొప్పున పెంపు

3,715 లక్షల టన్నులకు పెరిగిన గోధుమ సేకరణ

ఆరు రబీ పంటలకు రూ.8.36 లక్షల కోట్ల మద్దతు ధర



**న్యూఢిల్లీ:** రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి అన్ని రబీ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పెంచేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రబీ పంటల్లో కుసుమ మద్దతు ధరను అత్యధికంగా క్వింటాల్‌పై రూ.675 పెంచారు. ఆ తర్వాత ఆవాలకు రూ.413 పెంపు ప్రకటించారు. మసూర్ పప్పుకు

మిగతా 2లో...

# ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం

పట్టాల పంపిణీతో 26వేల పేద కుటుంబాలకు భరోసా

డబుల్ ఇంజన్ సర్కార్‌తో పేదలకు వందల రెట్ల లబ్ధి

ఎన్టీఆర్ జిల్లాలో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

రూ.28,112 కోట్ల విలువైన 707ఎకరాల భూములకు హక్కులు

విమెన్ వర్క్ ఫోర్సులో అగ్రస్థానంలో విశాఖ, విజయవాడ

కూటమి ప్రభుత్వ ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన వైపే

ప్రభుత్వం చేసే అభివృద్ధికి అడ్డు పడటమే గొడ్డలి పార్టీ పని

విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' బహిరంగ సభలో

ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ సింధూరదర్శిని:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు వేసిన ప్రతీ ఓటుకూ న్యాయం చేస్తూ ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడుతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని వ్యాఖ్యానించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూములకు హక్కులు కల్పిస్తూ పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంపుపై మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తో కలిసి నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. ఇప్పుడు విజయవాడలో 26,401 వేల మంది కుటుంబాలకు పట్టాలు ఇస్తున్నాం. మొత్తం కలిపి ఇప్పటి వరకూ 60 వేల మంది పేదలకు పట్టాలు

మిగతా 2లో...

# 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'

జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు - వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు

కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు - రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి

ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల - అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి



**విజయవాడ సింధూరదర్శిని:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్ చెప్పినట్లు తెలిపారు. వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక

మిగతా 2లో...

# వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల నిర్వహణపై ఒక రోజు శిక్షణ

సీఎం ఆదేశాల మేరకు నెట్ జీరో అమలు - పబ్లిక్ ప్రదేశాల్లో టాయిలెట్స్ ఏర్పాటు

రోడ్డు పక్కన వేస్ట్ క్లీనింగ్‌కు యంత్రాల వినియోగం - గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టి

డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలి - స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ల సమావేశం నిర్ణయం




**అమరావతి సింధూరదర్శిని:** రాష్ట్ర వ్యాప్తంగా 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల సమర్థ నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రాయపూడిలోని 3వ బ్లాక్‌లో కార్పోరేషన్ సమావేశ మందిరంలో బుధవారం సాయ ంత్రం కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అధ్యక్షతన డైరెక్టర్ల సమావేశం జరిగింది. సమర్థవంతమైన నిర్వహణతో డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, వాతావరణ కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాన్పూరు ఐఐటీ, ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ కేపీఎంజీ ఇన్ ఇండియా వారి సహకారంతో స్పెషల్ ఆపరేటింగ్ ప్రాసెసింగ్(ఎస్ఓపీ) విధానంలో రాష్ట్రంలో నెట్ జీరో అమలు చేయాలని, మార్కెట్లు, దేవాలయాలు... వంటి పబ్లిక్ ప్రదేశాల్లో టాయిలెట్స్ నిర్మించాలని, రోడ్డు పక్కన వేస్ట్ క్లీనింగ్‌కు యంత్రాలను వినియోగించాలని, గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టి పెట్టాలని సమావేశం నిర్ణయించింది. కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ,

మిగతా 2లో...

# మోదీ-ట్రంప్ ఫోన్ కాల్..

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్-అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

# రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్..

**(మొదటిపేజీ తరువాయి)**

రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున ఎంఎస్‌పీ పెంచారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా ఈ పెంపు చేసినట్లు కేంద్రం తెలిపింది. ఉత్పత్తి వ్యయంపై కనీసం 1.5 రెట్ల స్థాయిలో ఎంఎస్‌పీ ఉండేలా చూడాలన్న 2018-19 కేంద్ర బడ్జెట్ ప్రకటనకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇటీవలి కాలంలో తృణధాన్యాలతో పాటు పప్పులు, నూనెగింజల సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం ఎక్కువ మద్దతు ధర అందిస్తోంది. 2014-15 నుంచి 2025-26 మధ్య గోధుమల సేకరణ 3,715 లక్షల టన్నులకు పెరిగింది. 2004-05 నుంచి 2013-14 మధ్య ఇది 2,254 లక్షల టన్నులుగా ఉంది. ఆరు రబీ పంటల సేకరణ కూడా ఇదే కాలంలో 3,921 లక్షల టన్నులకు చేరింది. గతంలో ఇది 2,302 లక్షల టన్నులుగా ఉండేది. గోధుమ రైతులకు 2014-15 నుంచి 2025-26 మధ్య మద్దతు ధర రూపంలో రూ.7.31 లక్షల కోట్లు చెల్లించారు. 2004-05 నుంచి 2013-14 మధ్య చెల్లించిన రూ.2.56 లక్షల కోట్లతో పోలిస్తే ఇది ఎక్కువ. ఆరు రబీ పంటలు పండించే రైతులకు ఇదే కాలంలో రూ.8.36 లక్షల కోట్లు ఎంఎస్‌పీగా చెల్లించగా.. అంతకుముందు కాలంలో రూ.2.65 లక్షల కోట్లు చెల్లించారు.

# భారత్‌లోని ప్రతి ముస్లిం పూర్వీకులు రాముడు, కృష్ణుడే

**(మొదటిపేజీ తరువాయి)**

"మన ప్రాచీన రుషులు, శ్రీరామకృష్ణులు తమ పూర్వీకులేనని ముస్లిం సోదరులందరూ గుర్తించాలి. తమ మూలాలతో అనుసంధానమైతే వారు ఎన్నటికీ బలహీనంగా భావించరు" అని రాందేవ్ పేర్కొన్నారు. హిందూ-ముస్లింలు ఐక్యంగా ఉంటేనే దేశం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇదే తరహా వ్యాఖ్యలను గతంలో బీజేపీ మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ, ఉత్తరప్రదేశ్ మంత్రి ఆనంద్ స్వరూప్ శుక్లా కూడా చేసిన సందర్భాలు ఉన్నాయి.

### రేవంత్ వ్యాఖ్యలపైనా స్పందన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన 'శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు' అనే వ్యాఖ్యలపై కూడా రాందేవ్ స్పందించారు. సనాతన ధర్మంలో కులం, వర్గం పేరుతో కొందరు విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాముడు, కృష్ణుడు, శివుడు, హనుమంతుడు అందరూ ఒక్కటేనని, దేవుడి పేరుతో గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పథకాలతో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కొలుసు పార్థసారథి

బాపట్ల సింధూరదర్శిని: ప్రభుత్వ పథకాలతో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రేపల్లె పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం పర్యటించనున్న ప్రాంతాలను ఇన్చార్జి మంత్రి పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ లు కలిసి బుధవారం పరిశీలించారు. ముందస్తు ట్రయల్ రన్ నిర్వహించారు. హెలిప్యాడ్ ప్రాంతం, భద్రతా చర్యలను పరిశీలించారు. ప్రజాప్రతినిధులతో సీఎం ముఖాముఖి నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు. తదుపరి ప్రజావేదిక ప్రాంతానికి చేరుకున్నారు. ప్రజా వేదిక ఏర్పాట్లు, సీటింగ్ విధానం, సమీపంలో ఉన్న 57వ కార్యకర్తల సమావేశం రేపల్లె నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్ష సమావేశం వేదికను పరిశీలించారు. తదుపరి మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. పేదల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని పేదల సేవలో వంటి కార్యక్రమాలే చాటి చెబుతున్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రి అన్నారు. పేద లబ్ధిదారుల పట్ల అధికారులు సహృదయంతో వ్యవహరించాలి, సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించామన్నారు. పేదల సేవలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రతి నెల ఏదో ఒక నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరై లబ్ధిదారులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం సంతోషదాయకం అన్నారు. సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలు ఎలా లబ్ధి పొందుతున్నారు, ఎలాంటి మార్పు లబ్ధిదారుల్లో వస్తుంది,.. అనే విషయాలను రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుందన్నారు. పథకాల ద్వారా విద్యార్థులు చదువుకోవడమే గాకుండా వారి చదువుకు సరిపడా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తుందన్నారు. ప్రభుత్వ పరిపాలన మంచి విధానాలను పరిశీలించిన పెట్టుబడిదారులు, బహుళ జాతి కంపెనీలు రాష్ట్రంలోకి వస్తున్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రి చెప్పారు. ప్రజల సంక్షేమం కొరకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు గుర్తించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆర్థిక వనరులు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. డీఎస్సీలో 16,500 ఉద్యోగాలు విడుదల చేసి, ఉద్యోగాలు కల్పిస్తే వాటిపై అపోహలు సృష్టించడం సరికాదన్నారు.

# ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం

**(మొదటిపేజీ తరువాయి)**

ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.52 వేల కోట్ల విలువైన భూముల్ని పేదలకు ఇవ్వటం సంతోషంగా ఉంది. పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం ఇది. విజయవాడలో ఇస్తున్న భూముల విలువ రూ.28,112 కోట్లుగా ఉంది. 707 ఎకరాల్లోని 34 లక్షల చదరపు గజాల స్థలానికి పేదలకు హక్కులు కల్పించాం. ఒక్కో స్థలం విలువ రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ ఉంటుంది. ఇదే పేదల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం. దశాబ్దాలుగా పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించి మీ స్థలాలకు హక్కుల కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పేదలకు పట్టాలు వచ్చేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నా. గత పాలనలో ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం, ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భవిష్యత్తు కోసం జాగ్రత్తగా కాపాడుకోవాలని అందరికీ సూచిస్తున్నాను. రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళు న్నాం. విశాఖ, వట్టిచెరుకూరు, కంగుమంది, కైకలూరు, అమలాపురం లాంటి చోట్ల ఉన్న ఈ తరహా సమస్యల్ని పరిష్కరించి పట్టాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

### అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డంకులు

"2019-24లో గత పాలకులు ప్రతి ఇంట్లోనూ ఆస్తుల వివాదాలు సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి బొమ్మలేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ఇబ్బందులు సృష్టించారు. సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులు ఉంటే పేదలకు మరింత సంక్షేమం జరిగేది. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూములన్నిటిని రీసర్వే చేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. ఎలాంటి వివాదాలు లేని కొత్త వ్యవస్థను తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సంక్షేమం- అభివృద్ధి- సంపద సృష్టి అనేది నిరంతరం జరిగేలా వివిధ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. వైసీపీ రాక్షసులు పట్టిసీమ ప్రాజెక్టుకు అడ్డంపడ్డారు. కానీ పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికే 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం. ఎల్ నినో కారణంగా కృష్ణా నదిలో శ్రీశైలం, ప్రకాశం బ్యారేజీకి నీరే రాలేదు. పట్టిసీమ నుంచి నీరు తెచ్చి డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. విజయవాడకు కూడా నీటి సమస్య లేకుండా చేయగలిగాం. గోదావరి నదిలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 1400 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయి. రోజుకు 75 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. అందులో ఓ 100 టీఎంసీలు తెచ్చుకుంటే అంతా సస్యశ్యామలం అవుతుంది. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తి చేసి గ్రావిటీపై తీసుకువస్తాం. కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమ ప్రాంతానికి ఇస్తాం. అన్ని ప్రాంతాలకూ తాగు, సాగునీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం. మనతో పాటు మన పొరుగు రాష్ట్రాల వారు కూడా బాగుండాలన్నదే మా సిద్ధాంతం. గోదావరి - కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీటి కొరతే రాదు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేలకోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. 2028 కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా-గోదావరి నీళ్లు పుష్కలంగా మనకు వస్తాయి" అని సీఎం వ్యాఖ్యానించారు.

### మహిళా వర్క్ ఫోర్సులో ఏపీ కీలకం

"అభివృద్ధి భవిష్యత్తులో సంపద సృష్టికి అవసరం. అభివృద్ధి- సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు. ప్రజల ఆదాయాన్ని పెంచేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదల సంక్షేమం మా మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఠంచనుగా మొదటి తేదీనే వారికి పెన్షన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా ఆడబిడ్డలకు డబ్బులు ఆదా అవుతున్నాయి. గత పాలకులు రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం వేశారు. మేం ట్రూ డౌన్ చేసి విద్యుత్ భారం తగ్గించాం. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్నాం. అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపేలా మేం చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుల సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, నేతన్నల సేవలో కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాలకు చేయూత అందుతోంది. వడ్డెర్లు, గీత కార్మికులకు కూడా సహకారం అందిస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా పీ4 కార్యక్రమం తీసుకువచ్చాం. కుప్పంలో ఓ సాధారణ మహిళను టీవీఎస్ కంపెనీ దత్తత తీసుకుంది. నిన్నటి వరకూ కూలీగా ఉన్న ఆ మహిళ ఇటుకల బట్టీ యూనిట్ ను ఏర్పాటు చేసుకుని 20 మందికి ఉపాధి అందిస్తోంది. కేంద్ర గణాంకశాఖ విమెన్ వర్క్ ఫోర్సుపై ఓ నివేదిక విడుదల చేసింది. విశాఖ మొదటి స్థానంలో ఉంది. ప్రతీ వంద మందిలో 42 మంది మహిళలు ఉన్నారు. విజయవాడలో ప్రతీ వంద మందిలో 37 మంది పనిచేస్తున్నట్టు వెల్లడైంది. పారిశ్రామిక వేత్తలుగా ప్రతీ వంద మందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ కింద మార్కెటింగ్ చేయిస్తున్నాం. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే వచ్చే ఏడాదిలోగా మరో 5.5 లక్షల ఇళ్లు ఇస్తాం. పేదలందరికీ ఇంటిజాగా, ఇల్లు, తాగునీటికి కుళాయి ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని" సీఎం వ్యాఖ్యానించారు.

### గ్లోబల్ సిటీస్ ఇండెక్స్‌లో ఏపీ నగరాలు

పురాణ కాలంలో రాజులు యజ్ఞాలు చేస్తే రాక్షసులు అడ్డుపడే వారు. ఇప్పుడు గొడ్డలి పార్టీ అదే పనిచేస్తోంది. పేదలకు పట్టాలు ఇస్తుంటే ఎలా ఇస్తారంటూ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోంది. ఇలా ఏ పనిచేసినా ఆ పార్టీ నేతలు అడ్డుపడుతున్నారు. అమరావతి ప్రజా రాజధాని నిర్మాణాల్ని కూడా ఆ పార్టీ అడ్డుకుంటోంది. ప్రపంచ బ్యాంకులు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగులబెట్టారు. ఇలా నానా విన్యాసాలు చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగలబెట్టారు. నానా విన్యాసాలు చేశారు. మూడు రాజధానులని, అమరావతి శ్మశానమని వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత వచ్చిన రోజే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. మావిగన్ అంటే విజయవాడలో ఉన్నవారికైనా అర్థం అయ్యిందా అని ప్రశ్నిస్తున్నా. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా అమరావతి అత్యుత్తమ రాజధాని నగరంగా తయారవుతుంది. విజయవాడకు, అమరావతికి అందం తెచ్చిపెట్టేది నీళ్లే. ఇది బ్లూ సిటీ, 50 శాతం పచ్చదనంతో కళకళలాడేలా నగర నిర్మాణం జరుగుతోంది. రాజధాని అమరావతిలో వినియోగించే విద్యుత్ అంతా గ్రీన్ ఎనర్జీనే. నెట్ జీరోగా నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం.

విజయవాడ, గుంటూరులో భూములకు విలువ పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. బుల్లెట్ ట్రైన్ సహా, 4 లేన్ రైల్వే లైన్ వస్తుంది. అమరావతి-విజయవాడ-గుంటూరు ఒకే నగరంగా తయారవుతాయి. మన విజయవాడ ప్రపంచంలోని వెయ్యి నగరాల్లో చోటు సంపాదించింది. నాణ్యమైన జీవన ప్రమాణాలు, మానవ వనరులు, పర్యావరణం లాంటి అంశాల్లో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ చోటు సంపాదించాయి. విజయవాడ నగరంలో కాలుష్యం లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. విజయవాడ ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ తో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం. మచిలీపట్నంలో గోవాషిప్ యార్డు షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మిస్తోంది. రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో ఈ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ప్రకాశం బ్యారేజి ఎగువన దిగువన వైకుంఠపురం, చోడవరం దగ్గర బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వచేస్తాం. అమరావతికి కనెక్టివిటీ పెరిగేలా వెస్ట్ బైపాస్ తో పాటు మరో బ్రిడ్జి కూడా నిర్మాణం చేస్తాం.

రూ.50 వేల కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురంలో, వెలిగొండ మార్కాపురంలో, భోగాపురం విజయనగరంలో మార్పులు తీసుకువస్తున్నాయి. అమరావతి ఈ ప్రాంతంలో భూముల రేట్లు పెరిగాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్, రైల్ నెట్వర్క్‌లు పూర్తై అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

### పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

"2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువగా రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఆ కష్టనష్టాలను అధిగమించి వికాసం వైపు మనం ముందడుగు వేస్తున్నాం. ప్రతీ అడుగు స్వర్ణాంధ్ర సాధన దిశగా వేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఇక ఎవరి వల్లా రాష్ట్రం నష్ట పోకూడదనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా బలమే శ్రీరామ రక్షగా 2024లో మేం అధికారంలోకి వచ్చాం. గొడ్డలి పార్టీని చిత్తుగా ఓడించి శాశ్వతంగా సమాధి చేయాలని కోరుతున్నా .ప్రభుత్వం చేసిన మంచి గురించి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. పేటీఎం బ్యాచ్‌ల రీల్స్‌తో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. లబ్ధిపొందిన వారంతా అనుభవాలు పంచుకుంటే సోషల్ మీడియా బద్దలవుతుంది. గతంలో సీఈఓ సీఎం అని పిలిచినా కలగని ఆనందం వాటర్ మాన్ అంటూ చేసిన వ్యాఖ్యతో కలిగింది. పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు, తాగు నీరందిస్తున్నందుకు వాటర్ మాన్ అంటూ పత్రికలు రాశాయని" సీఎం వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ సహా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల నిర్వహణపై ఒక రోజు శిక్షణ

**(మొదటిపేజీ తరువాయి)**

రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిపోయిన లెగసీ వేస్ట్‌ని త్వరగా తొలగించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లెగసీ వేస్ట్ త్వరితగతిన క్లియర్ చేయడానికి అవసరమైనచోట్ల జేసీబీలను వినియోగించాలన్నారు. నగరాలు, పట్టణాలలో ఫ్రెష్ గా వచ్చే వేస్ట్ ని లెగసీ వేస్ట్ లో కలపకుండా చూడాలని, కమిషనర్లకు అందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. లెగసీ వేస్ట్ తొలగించే క్రమంలో లోడింగ్ సమయంలో వేస్ట్ కింద పడకుండా చూడాలన్నారు. కార్పోరేషన్ కార్యక్రమాలన్నీ ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా ఉంచాలని చెప్పారు. ఇన్సూరెన్స్ లేని ఈ-ఆటోలకు ఇన్సూరెన్స్ చేయించాలని చెప్పారు. రోడ్డు పక్కన వేస్ట్ క్లీన్ చేయడానికి కొత్తగా 'స్వచ్ఛపథం'పేరుతో యంత్రాలను వినియోగించనున్నట్లు తెలిపారు. మొదట ప్రయోగాత్మకంగా జిల్లాకు ఒక యంత్రం ఇచ్చే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. ఈ యంత్రాలు రోడ్ల పక్కన కొబ్బరిబోండాలను కూడా క్లీన్ చేస్తాయన్నారు. కార్పోరేషన్ తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమం బయోమైనింగ్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, ఈ-ఆటోలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగు దొడ్లు, జరుగుతున్న పనులు, ఇతర మిషనరీకి సంబంధించిన పూర్తి వివరాలు జిల్లాల వారీగా, మున్సిపాల్టీల వారీగా తయారు చేసి డైరెక్టర్లకు అందజేయాలని అర్బన్, గ్రామీణ విభాగాలకు చెందిన అధికారులకు ఆయన చెప్పారు.

కార్పోరేషన్ తరఫున కొనుగోలు చేసే యంత్రాల నాణ్యత విషయంలో, నాణ్యత చెక్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అలాగే, గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టి పెట్టాలని అధికారులను కోరారు. ఇంటింటికి తిరిగి చెత్తసేకరించే ఎలక్ట్రిక్ వాహనాలు, ఏజన్సీల నిర్వహణ, వెట్ వేస్ట్, బయోమైనింగ్, డ్రైవేస్ట్, లిక్విడ్ వేస్ట్, రీసైక్లింగ్, బయోఫర్టిలైజర్స్, సోలార్ విద్యుత్, 15వ ఫైనాన్స్ నిధుల వినియోగం... తదితర విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో మున్సిపాల్టీలకు, పంచాయతీలకు ఇవ్వడానికి 267 ఈ-ఆటోలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పి.సంపత్ కుమార్ ఆన్ లైన్ లో పాల్గొనగా, కార్పోరేషన్ ఎండీ బండా సునీల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు చిన్ని శ్రీనివాసరావు, రవి కుమార్, ఆరుద్ర భూలక్ష్మి, లక్ష్మణరావు బొమ్మినేని, ఎం.నాగలక్ష్మి, ఎన్.పర్వీన్ భాను, నాగమణి బోలెం, పరుచూరి భవానీ రవికుమార్, రాము బుచ్చా, రెడ్డివారి మంజునాథ్, సానారెడ్డి కల్పనారెడ్డి, ఉదయ భాస్కర్ కూచిపూడి, పట్టాభిరామయ్య సాలాది, మువ్వల వెంకట రమణ, కార్పోరేషన్ సీఈ వేణుగోపాల్, , సీఓఓ దశరథ రామిరెడ్డి, ఈడీ ఊర్మిళాదేవి, అర్జునరావు, ఎఫ్ఎం విజయశేఖర్, ఈఈ సుహాసిని, డీఈలు వరప్రసాద్, జయదేవ్, సతీష్, లక్ష్మి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'..

**(మొదటిపేజీ తరువాయి)**

వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు. హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చే ఆర్థిక సామర్థ్యం ఎర్ర గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డికి లేదని.. రాజకీయంగా లబ్ధి పొందిన జగన్ కుటుంబానికే ఆ సామర్థ్యం ఉందని ఆరోపించారు. సుపారీకి సంబంధించిన నగదులో రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని చెప్పారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజామునే వివేకానందరెడ్డి చనిపోయిన విషయం జగన్‌కు తెలిసినా.. సాయంత్రం వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లో ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు. నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలను తొలగించి, గుండెపోటుగా ప్రచారం చేయడం ద్వారా ఆధారాలను మార్చేందుకు ప్రయత్నించారని నిమ్మల ఆరోపించారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక విచారణను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.

దస్తగిరి, సునీల్ యాదవ్ వాంగ్మూలాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్‌అవుట్ ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు కేసులో కీలకంగా ఉన్నాయని మంత్రి అన్నారు. నిందితులు తనపై ఆరోపణలు చేస్తున్నా జగన్ స్పందించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేకా హత్యపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిమ్మల డిమాండ్ చేశారు.

# 15లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

పల్లె పండుగ 3.0 కింద కోవూరు నియోజకవర్గానికి 217 పనులు.. రూ.9.16 కోట్లు మంజూరు

గ్రామాల్లో రోడ్లు, కాలువలతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



బుచ్చిరెడ్డిపాలెం( సింధూర దర్శిని) సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; కూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమాన్ని, మరొకవైపు అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ గ్రామాల సమగ్ర వికాసానికి పెద్దపీట వేస్తోందని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బుచ్చిరెడ్డిపాళెం రూరల్ పరిధిలోని జొన్నవాడ గ్రామం ఎస్టీ కాలనీలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదయగిరి నియోజక వర్గం రామాపురంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.

### కోవూరు నియోజకవర్గానికి రూ.9.16 కోట్లు

వీబీజీ రామ్ జీ -'పల్లె పండుగ 3.0' పథకం కింద కోవూరు నియోజకవర్గానికి మొత్తం 217 పనులకు గాను రూ.9.16 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. మండలాల వారీగా నిధుల కేటాయింపులను పరిశీలిస్తే, బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 47పనులకు గాను రూ.1.88 కోట్లు కేటాయించారు. అలాగే కొడవలూరు మండలంలో 56పనులకు రూ.2.06కోట్లు, ఇందుకూరుపేట మండలంలో 36 పనులకు రూ.2.00 కోట్లు, విడవలూరు మండలంలో 46 పనులకు రూ.1.62 కోట్లు, కోవూరు మండలంలో 32 పనులకు గాను రూ.1.60కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

### స్థానిక నాయకుల భాగస్వామ్యంతోనే పనులు

మంజూరైన 217 పనులను తొలిపనిగా జొన్నవాడ ఎస్టీ కాలనీ సీసీ రోడ్డుతో ప్రారంభించామని, రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లోని ఎస్టీ, ఎస్సీ, బీసీ కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ పనులన్నింటినీ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతోనే పూర్తి చేయించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. పర్యటనలో భాగంగా స్థానికులు కోరిన తాగునీటి ట్యాంకు, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### కూటమి అభ్యర్థులను ఆదరించాలి

రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామాలు, పట్టణాలు సస్యశ్యామలంగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల్లో గుంతలు లేని రోడ్లు, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రజలంతా అండగా నిలవాలని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల మేరకు పోటీ చేసే కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు.



# మొదటి 1,000 రోజులు.. శిశు భవిష్యత్తుకు కీలకం

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు అవగాహన

గూడూరు (సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా "పోషణ - బాలల వికాసానికి ప్రారంభ ప్రేరణ" థీమ్-4లో భాగంగా మొదటి 1,000 రోజుల ప్రాముఖ్యత పై గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అశోకనగర్ సెక్టార్ పరిధిలోని అశోక్ నగర్ 2 అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా అంగన్వాడీ ఉత్సవాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుజనా మాట్లాడుతూ గర్భధారణ నుంచి బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వరకు ఉండే మొదటి 1,000 రోజులు శిశువు శారీరక, మానసిక, మెదడు వికాసానికి అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ కాలంలో తల్లులకు పోషకాహారం, శిశువులకు తల్లిపాలు, అనుబంధ ఆహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రతతో పాటు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషణ, ఆరోగ్య, బాల్యారంభ విద్య తదితర సేవలపై తల్లులకు అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి పంపిస్తూ సేవలను సద్వినియోగం చేసుకుంటున్న ఇద్దరు తల్లులను అంగన్వాడీ కార్యకర్తలు సన్మానించారు. అదేవిధంగా అంగన్వాడీ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న కార్యకర్తలు తులసి, విజయలక్ష్మిలను సూపర్వైజర్ ఆర్. సుజనా సన్మానించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు మెరుగైన పోషణ, ఆరోగ్యం, బాల్యారంభ విద్య అందించడంలో కార్యకర్తల పాత్రను అభినందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తులసి, విజయలక్ష్మి, అంగన్వాడీ సహాయకులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## డాక్టర్ లీలా కృష్ణ - ఇంటింటికి లార్వా సర్వే



గూడూరు (సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో దివి పాలెం 1 గాంధీనగర్ దివి పాలెం టు అడవి కాలనీ నందు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేసి వారికి డెంగి మలేరియా ఫైలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు పైన అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ లీలా కృష్ణ హాజరై రోగులు పరీక్షించి వారికి మందులు పంపిణీ చేసి తగు సూచనలు తెలియజేశారు. లార్వా సర్వేలు హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య ప్రజలకు అవగాహన కల్పించారు. వారితో గాంధీనగర్ నందు ఏఎన్ఎం సునీత ఆశా కార్యకర్తలు నిర్మల మరియు లీలావతి అడవి కాలనీ నందు ఏఎన్ఎం స్వరూప ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మగ ఆరోగ్య కార్యకర్త నూర్ మొహుద్దీన్ తగు సూచనలు ఇవ్వడం జరిగింది. గాంధీ దగ్గర అడవి కాలనీ నందు 300 ఇల్లు లార్వా సర్వే నిర్వహించి వారికి అవగాహన కల్పించడం 60 మంది కి చిరు వ్యాధులు వైద్యం అందించడం ,నాలుగు గ్రూప్ మీటింగ్లో ఆరోగ్య విద్య బోధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన కనిపించింది ఈ కార్యక్రమానికి డాక్టర్ లీలా కృష్ణ వైద్యాధికారి చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు అనేక సూచనలు తెలియజేశారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

## రాజనేని శ్రీనివాసులు నాయుడు పుట్టినరోజు సందర్భంగా విద్యా సామాగ్రి పంపిణీ

గూడూరు (సింధూరదర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరుజిల్లా; రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పాలిచర్ల వారి పాలెం ఎలిమెంటరి పాఠశాలలో పలకలు బలపాలు చాకొలేట్లు బిస్కట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాబు ,ప్రజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



# 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా అధ్యక్షులు డి.పి.పోలయ్య కార్మిక వర్గానికి పిలుపు




గూడూరు(సింధూరదర్శిని)30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియు) రాష్ట్ర తొమ్మిదో మహాసభలను అక్టోబర్ మూడు నాలుగు తేదీలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరుగుతాయని ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు డి.పి. పోలయ్య అన్నారు. ఈ మహాసభలకు ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గాయల్ మార్క్ లిస్ట్ విశ్లేషకులు రమేష్ పట్నాయక్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబాబు నాలుగు లేబర్ కోడ్స్-రాజ్యాంగ హక్కులు అనే అంశాలపై ప్రసంగ పాఠాలు ఉంటాయని వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్మిక సంఘాల నాయకులు సందేశాలు ఉంటాయి. తెలిపారు. బుధవారం నాడు స్థానిక సైదాపురంలో సిపిఐ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో తొమ్మిదో రాష్ట్ర మహాసభలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.పి. పోలయ్య మాట్లాడుతూ భారతదే శంలో కార్మిక వర్గంపై శ్రమ చేసే అసంఘటిత రంగంపై కార్పొరేట్ లు, పెట్టుబడిదారులు కార్మికులు శ్రమని దోపిడీ చేస్తుంటే వారిని అరికట్టి రాజ్యాంగంలో పేర్కొన్న చట్టాల అమలు చేయవలసిన పాలకులు వారికి వర్తస్తు పలుకుతూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్గా మార్చి వారికి ఊడిగం చేస్తున్నారని పాలకవర్గాలని తుప్పారపట్టారు. దేశంలో ధరలు విలయతాండవం చేస్తుంటే మన పాలకులు సామ్రాజ్యవాద దేశమైన అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకొని 500 వస్తువులపై సున్నా సుఖంతో దిగుమతి చేసుకోవడం అంటే భారతదేశంలో 140 కోట్ల భారతీయుల శ్రమ ద్వారా ఉత్పత్తి అయిన సరుకులకు మార్కెట్ లేకుండా సంక్షోభంలోకి నెట్టివేస్తూ భారత ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేస్తున్నారని పెట్టుబడుదారులకు తొత్తులుగా మారటం దుర దృష్టకరమన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కావున జిల్లాలోని కార్మిక వర్గం ఆ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నవకోటి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అనిల్, నాయకులు కె.రమణరాజు, ఎ.శీనయ్య, పి. వెంకటరమణయ్య, ఐ.కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలి

## 12వ పిఆర్సి అమలు చేయాలి:సి.ఐ.టి.యు డిమాండ్



గూడూరు(సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని,అలాగే మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచి మూడు సంవత్సరాలపై పడుతున్నా ఇంతవరకు జీతాలు పెంచలేదని, 12వ పి.ఆర్.సి కమిషన్ అమలు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ చనిపోయిన కార్మికులు మరియు రిటైర్మెంట్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యుటీ, పెన్షన్ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పి.ఆర్.సి జీతాలు,డిఏ, మరియు కరువు భత్యం వర్తింపజేయాలని, నాటి ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యంతో కూడిన జీతాలు చెల్లిస్తామంటూ జీవో ఆర్టీ నెంబర్ 1615 ను 2013లో జారీ చేసిందని, ఈ జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాల్లో కార్మికులు అమలు చేయాలని ధర్నాలు నిర్వహించడం జరిగిందని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్,డీజిల్, నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయడం లేదని, గత ఎనిమిదేళ్లలో అన్ని రకాల ధరలు వందలరెట్లు పెరిగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు రెట్టింపు అయ్యాయని, పిల్లల విద్యా ఫీజులు, వైద్యఖర్చులు ఇంటి అద్దెలు అమాంతంగా పెరిగి పోయాయని, అయితే ఉద్యోగుల, కార్మికుల జీతాలు ప్రభుత్వాలు సకాలంలో పెంచడం లేదని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు ఏళ్ల తరబడి జీతాలు పెరగకపోవడం వల్ల జీవితాంతం నష్టపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయమైన కోరికలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ వై.మల్లికార్జున్ రావు కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దారా కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు డి.మణెమ్మ, కమిటీ సభ్యులు గూడూరు మని, గద్దల మేరీ,పద్మమ్మ, పెంచలమ్మ, నారాయణమ్మ, ఎం జయలక్ష్మి, గూడూరు సి.ఐ.టి.యు కార్యదర్శి బి.వి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# రోటేరియన్స్‌కు ఘన సన్మానం

గూడూరు (సింధూరదర్శిని)30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; రోటరీ క్లబ్ నందు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రొటేరియన్స్ కు సన్మాన కార్యక్రమం జరిగింది. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రొట్టెరియన్స్ ఏ కిరణ్ చక్రవర్తి, పీవీ కృష్ణయ్య, బీమా శివకుమార్ రెడ్డి, జి ఎస్ రాఘవరెడ్డి, పి రఘురాం రెడ్డి, ఎం దయాకర్ రెడ్డి, పి నిరంజన్ రెడ్డి కు సన్మానం జరిగింది.బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వీరందరూ రోటరీకి ఎన్నో సేవలు చేశారని రోటరీ ఈ స్థాయిలో ఉండటం వారు ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వారి సేవలను ప్రశంసించారు, వారు ఇప్పుడు ఉన్న రొటీరియన్స్కు ఆదర్శప్రాయులని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ఎం.బాలకృష్ణరాజు హోస్ట్గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్ రెడ్డి డాక్టర్ రోహిణి ఎల్లసరి గోపాల్ రెడ్డి మరియు గూడూరు వెస్ట్ క్లబ్ సభ్యులు, ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి సమన్వయ కమిటీ

**సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై కూటమి నేతలతో మంత్రి నారాయణ చర్చ**

**16వ ఆర్థిక సంఘం నిధుల కోసం ఎన్నికలు జరగాల్సిందే - కోర్టు వివాదం లేని చోట ఎన్నికల నిర్వహణకు చర్యలు**



కాకినాడ సింధూరదర్శిని: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. కాకినాడ జిల్లాలో పర్యటించిన ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**అందరి అభిప్రాయాలు తీసుకున్నాం**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ఎన్నికలకు వెళ్లేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. పార్టీ అధినేతల ఆదేశాల మేరకే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించినట్లు మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీల మధ్య సమన్వయం పెంచుకుని ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించామని చెప్పారు.

**అభ్యర్థుల ఎంపికపై కమిటీ**

జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన చోట అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక పై కమిటీ నిర్ణయం తీసుకున్న అనంతరం పార్టీ అధినేతల ఆదేశాల మేరకే పేర్లను అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సీట్ల సర్దుబాటు విషయంలోనూ కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్తామని తెలిపారు.

**16వ ఆర్థిక సంఘం నిధులు కీలకం**

స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం ద్వారా రావాల్సిన నిధులు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉందని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. స్థానిక సంస్థలు బలోపేతం కావడంతో పాటు వాటికి అవసరమైన నిధులు అందాలంటే ఎన్నికల ప్రక్రియ పూర్తవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు.

**కోర్టు వివాదం లేని చోట ఎన్నికలు**

కోర్టు వివాదాలు లేని ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముందుకు వెళ్తామని మంత్రి నారాయణ తెలిపారు. న్యాయపరమైన వివాదాలు లేని ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం, సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలను పార్టీ అధినేతల మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# సమన్వయంతోనే పారిశ్రామిక ప్రాంతీయ ప్రగతి సాధ్యం:కలెక్టర్ హిమాన్షుశుక్ల

**తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలోని జిల్లాలను సమగ్ర ఆర్థిక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి**

తిరుపతి(సింధూరదర్శిని)30 సెప్టెంబర్ తిరుపతి జిల్లా; తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలోని జిల్లాలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే సమగ్ర పారిశ్రామిక, ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్లో తిరుపతి ఎకనామిక్ రీజియన్ సీఈఓ ముకేశ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో జరిగిన భాగస్వాముల సదస్సులో కలెక్టర్ పాల్గొని జిల్లాలోని అభివృద్ధి అవకాశాలు, మౌలిక వసతుల అవసరాలు, పారిశ్రామిక రంగానికి సంబంధించిన అంశాలను వివరించారు. 2047 నాటికి తిరుపతి ఎకనామిక్ రీజియన్‌ను రూ. 80 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా ప్రాంతీయ వనరులు, ప్రత్యేకతలను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని సీఈఓ ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. పరిశ్రమలు, పర్యాటకం, వ్యవసాయం, లాజిస్టిక్స్, సేవల రంగాల్లో సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడం ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను పెంచవచ్చన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు, కనెక్టివిటీ, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక




దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాల సరిహద్దులకు పరిమితం కాకుండా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు తదితర జిల్లాలను ఒకే ఆర్థిక రీజియన్‌గా పరిగణించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నెల్లూరు జిల్లాలోని పోర్టును కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎగుమతులు, దిగుమతులకు గేట్‌వేగా వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను రీజియన్ స్థాయిలో పరిష్కరించేందుకు 400 కేవీ సబ్‌స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. అలాగే శ్రీశైలం, సోమశిల, కండలేరు ప్రాజెక్టుల ద్వారా నీటి సరఫరాపైనా జిల్లాల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు.

ముఖ్యమంత్రి నిర్దేశించిన 15 శాతం వృద్ధి రేటును సాధించేందుకు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పరస్పరం సహకరించుకుంటూ ఒకే దిశగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సమస్యలు, ఫీడ్‌బ్యాక్‌ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అమరావతి స్థాయిలో త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని తెలిపారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్‌లో భాగస్వామ్య జిల్లాల వనరులు, అవకాశాలను సమన్వయంతో వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు మరింత ఊతం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం

**కమిషనర్ వై ఓ. నందన్**



నెల్లూరు( సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గం 117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) రెండవ దశ నిర్వహణపై అవగాహన సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులు జనసేన - శ్రీకాంత్, టిడిపి - అజయ్ కుమార్, కాంగ్రెస్ - సంజయ్ కుమార్, బిజెపి - హర్షవర్ధన్, వైఎస్సార్ సిపి - అర్షిత్ రెడ్డి, ఏ.ఈ.ఆర్.ఓ డి.వి లక్ష్మీ, డిప్యూటీ తహాశీల్దార్ ఆనంద్, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మండల స్థాయి నుండి జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపిక



గూడూరు( సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; సేవా సంకల్ప్ అభియాన్ -- 2026 ఆధ్వర్యంలో జి.ప. ఉన్నత పాఠశాల- చిల్లకూరు వేదికగా నిర్వహించిన మండల స్థాయి చిత్రలేఖన పోటీలు విద్యార్థుల్లోని సృజనాత్మకతకు, కళా ప్రతిభకు అద్దం పట్టాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు డివిజన్ డిప్యూటీ డీఈవో అధికారి సనత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా 25 కోట్ల మంది పిల్లలు కలలను సాకారం చేసేదిశగా దేశం ముందుకు పోతుందని ఆకాంక్షించారు. చిల్లకూరు మండల స్థాయి చిత్రలేఖన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లకూరు విద్యార్థిని విద్యార్థులు సీనియర్స్ విభాగము నుండి ప్రథమ బహుమతి, జూనియర్స్ విభాగము నుండి ప్రథమ బహుమతి పొందడం అభినందనీయమని చిల్లకూరు మండలం నుంచి ఎంపికైన పదవ తరగతి చదువుతున్న చరణదీప్, ఎనిమిదో తరగతి చదువుతున్న కృపా ప్రార్థన ను అభినందించి బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే చిత్రలేఖన పోటీలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న డ్రాయింగ్ మాస్టర్ మల్లికార్జునకి అభినందనలు జిల్లాస్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను

పై కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరదరెడ్డి జ్యోతి రెడ్డి, ఫస్ట్ అసిస్టెంట్ వై సులోచన, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు చంద్రా ,తెలుగు పండిట్ ఏ అప్పలనాయుడు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వి శ్రీనివాసులు, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు యం స్వర్ణలత, ఫిజికల్ డైరెక్టర్ పి శ్రీనివాసులు, హిందీ పండిట్ ఏటీకే రాజ్ కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఏకోలు మల్లికార్జున్, యం. వాసుదేవయ్య, చిత్రలేఖన ఉపాధ్యాయులు పాల మల్లికార్జున్, కలిచేటి భాస్కర్ ,భవిత సెంటర్ ఉపాధ్యాయులు డా నాగరాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## త్వరితగతిన బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్**

గూడూరు( సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంబలేరు బ్రిడ్జ్ గుంతల మయంగా ఉన్న రోడ్డు వలన ప్రయాణికుల రాకపోకలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా అధికారులకు, కాంట్రాక్టర్లకు తెలిపి గుంతల మయంగా ఉన్న రోడ్‌ను మరమ్మత్తులు చేయమని తెలపగ పూడ్చిన గుంతలను పరిశీలించి, వీలైనంత త్వరగా మంజూరు అయిన నిధులతో బ్రిడ్జ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.

## ఘనంగా గోను శివకుమార్ ఉత్తర క్రియలు

**నివాళులర్పించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు (సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; పట్టణంలోని శాంతి నగర్ నందు జరుగుతున్న రాష్ట్ర ఎస్సీ కమిటీ సభ్యులు కీ శే గోను శివకుమార్ ఉత్తరక్రియలలో పెద్దలు నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం గోను శివకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ,కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మట్టం శ్రావణి రెడ్డి, ఆరవ పార్వతయ్య, ఏసు పాక పెంచలయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యం చేసిన చిన్నారికి ఘన సత్కారం

**పూతలపట్టు ఎమ్మెల్యే, చిత్తూరు ఎమ్మెల్యే**




కాణిపాకం( సింధూరదర్శిని) 30 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీకాణిపాకవరసిద్ధి వినాయకస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కల్పవృక్ష వాహనం సందర్భంగా దేవస్థానం ఆస్థాన మండపం నందు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో కూచిపూడి నృత్యం చేసిన ఏలూరు చెందిన చిన్నారికి హాశ్రితకు అభినందనలు తెలిపి, ప్రశంసా పత్రాన్ని పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ అందజేసి ఘన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, బోర్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన శ్రావణి రెడ్డి



తిరుపతి( సింధూరదర్శిని) 30 సెప్టెంబర్ తిరుపతి జిల్లా ; టిడిపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కందుకూరు నియోజకవర్గ పరిశీలకలు మట్టం శ్రావణిరెడ్డి. ఈ సందర్భంగా శ్రావణిరెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తిరుపతి అలిపిరి నుంచి వారణాసి వరకు బైక్ ర్యాలీని ప్రారంభించేందుకు తిరుపతికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా. శ్రీనివాస్ ని తిరుపతి నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.



# వైభవంగా కల్పవృక్ష వాహన సేవ

కాణిపాకం( సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; కాణి పాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి దేవ స్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగ ంగా బుధవారం కల్పవృక్షం వాహ నం సందర్భంగా ఆలయంలో విశేష పూల అలంకరణలు, ధ్వజస్తంభం మరియు ఆలయం ప్రత్యేక పూలతో సుందరీకరణం చేయడం జరిగింది, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, మరియు దేవస్థానం సిబ్బంది, అర్చకులు వేద పండితులు ఆధ్వర్యం లో కల్పవృక్ష వాహన సేవ నిర్వ హించడం జరుగుతుంది, అందులో భాగంగా ఉదయం సుమారు 350 కలిశాలతో కాణిపాకం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, ఆలయం లోని కళ్యాణ వేదిక దగ్గర ఉత్సవ మూర్తులకు వైభవంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరుగు తుంది, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ.వో పెంచల కిషోర్ , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్, సతీష్, సుబ్బారెడ్డి, కృష్ణవేణి, అనసూయ, వసంత, ఏఈ వోలు, సూపర్డెంట్లు, అధికారులు, అర్చకులు,వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.









# పెండింగ్ అనుమతులపై మంత్రి నారాయణ ఫోకస్

పెద్దగా ఇబ్బందుల్లేని దరఖాస్తులకు రేపటిలోగా అనుమతులు ఇవ్వాలి

పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ

దరఖాస్తుదారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మంత్రి



అమరావతి సింధూర దర్శిని బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతుల కోసం దాఖలైన పెండింగ్ దరఖాస్తులపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ కారణాలతో అనుమతులు నిలిచిపో యిన దరఖాస్తులపై టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లతతో కలిసి ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులతో మంత్రి నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి.. వారి దరఖాస్తులు ఏ కారణంతో నిలిచిపోయాయో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనుమ తుల జారీలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. పెద్దగా ఇబ్బందులు లేని దరఖాస్తులను వెంటనే పరిశీలించి రేపటిలోగా అనుమతులు మంజూరు చేయాలని టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లతను మంత్రి ఆదేశించారు. మిగిలిన దరఖాస్తుల్లో ఉన్న సమస్యలను కూడా వేగంగా పరిష్కరించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యానికి తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన ఎమ్మెల్యే



గూడూరు (సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; టిడిపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి నుండి విజయవాడ వెళుతున్న రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని బూథనం ఏ 5 హోటల్ నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గంలో పలు సమస్యలను, స్థానిక ఎన్నికలపై పలు విషయాలను వారితో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్ , బిల్లు చెంచురామయ్య , చిట్టేటి నారాయణ , అబ్దుల్ రహీం , దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వ్యాపారస్తులు స్వర్ణకారులకు 'బీఐఎస్' అవగాహన సదస్సు

గూడూరు( సింధూర దర్శిని) 30 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) విజయవాడ శాఖ మరియు గూడూరు జ్యువెలర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక హోటల్ బ్లూమ్‌లో స్వర్ణకారులు, నగల వ్యాపారులకు హాల్‌మార్కింగ్ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బీఐఎస్ విజయవాడ శాఖ జాయింట్ డైరెక్టర్ / సైంటిస్ట్–డి శ్రీ టి. అర్జున్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాల్‌మార్కింగ్ నిబంధనలు పాటించని వారిపై, బీఐఎస్ హాల్‌మార్క్‌ను దుర్వినియోగం చేసే వారి పై చట్టపరమైన నిఘా, సోదాలు జప్తు చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బీఐఎస్ చట్టం 2016 ప్రకారం జరిమానాలు, ప్రాసిక్యూషన్ మరియు లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### తప్పనిసరి హాల్ మార్కింగ్

బంగారు ఆభరణాలకు తప్పనిసరి హాల్‌మార్కింగ్ నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు మరియు వినియోగదారులకు కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించారు.

### వెండి ఆభరణాల హాల్ మార్కింగ్

వెండి వస్తువుల హాల్ మార్కింగ్‌లో వస్తున్న తాజా మార్పులు, విధానాలను వివరించారు.





### నూతన మార్పులు

ఆభరణాల హాల్‌మార్కింగ్ సమయంలో ఫోటో తీయడం, బరువును నమోదు చేయడం వంటి సరికొత్త నిబంధనల గురించి తెలియజేశారు. దీనివల్ల పారదర్శకత పెరిగి వినియోగదారుల్లో మరింత నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఆభరణాల ప్రామాణికతను తనిఖీ చేసుకునేందుకు ఉపయోగపడే బిస్ కేర్ మొబైల్ యాప్ పనితీరును ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం జరిగిన చర్చా వేదికలో వ్యాపారులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు, నాయుడుపేట, కోట ప్రాంతాలకు చెందిన జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ జాయింట్ డైరెక్టర్ బిస్ సోమిశెట్టి చెంచురామయ్య , కొండ భాస్కర్ , సొల్లేటి ప్రసాద్ , సుజన్ మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# వరుసగా మూడో రోజూ నష్టాల్లో మార్కెట్లు..

సెన్సెక్స్ 48 పాయింట్లు డౌన్

95.75 పాయింట్లు పతనమై 22,620 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు లాభాల్లో

చమురు ధరల పెరుగుదలతో ఆందోళనలు

లాభాల్లో రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, మీడియా రంగ సూచీలు

ఇన్వెస్టర్లను ఇంకా వెంటాడుతున్న చమురు ధరల భయాలు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అమెరికా-ఇరాన్ చర్చల్లో పురోగతి ఉంటుందన్న ఆశలు తగ్గడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. బుధవారం సెన్సెక్స్ 48.78 పాయింట్లు నష్టపోయి 72,480.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 95.75 పాయింట్లు పడిపోయి 22,620.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి 22,600-22,550 స్థాయి తక్షణ మద్దతుగా ఉంటుందని మార్కెట్ నిపుణులు తెలిపారు. 22,500 కంటే దిగువన నిలకడగా ట్రేడైతే 22,300 స్థాయికి పడిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. 22,800 వద్ద తక్షణ నిరోధం ఉందని చెప్పారు. హెల్త్‌కేర్, ఫార్మా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్, మ్యాక్స్ హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్, బీఎస్ఈ తదితర షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి.
అయితే విస్తృత మార్కెట్‌లో కొంత స్థిరత్వం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.02 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.27 శాతం లాభపడ్డాయి. రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, మీడియా రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి. హెల్త్‌కేర్, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్ రంగాలు వెనుకబడ్డాయి. చమురు ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు మళ్లీ పెరిగాయని నిపుణులు తెలిపారు. దీని ప్రభావం కంపెనీల ఆదాయాలు, ఆర్థిక వృద్ధిపై పడొచ్చన్న భయాలతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. స్థూల ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చే వరకు బలమైన ఆర్థిక ఫలితాలు ఉన్న కంపెనీలపైనే ఇన్వెస్టర్ల దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు.

# 'సర్'పై వివాదం వేళ.. ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

కొత్త ఓటర్లకు తల్లిదండ్రుల వివరాలు అక్కర్లేదు

తాతలు, నానమ్మల వివరాలూ అవసరం లేదు

సర్ పూర్తయిన చోట అదనపు డిక్లరేషన్ అవసరం లేదన్న ఈసీ

సర్ కొనసాగుతున్న చోట పాత నిబంధనే

ఫారం-6 ద్వారా కొనసాగనున్న నిరంతర నమోదు



కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక మార్పు చేసింది. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ' (సర్) పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇక తల్లిదండ్రులు, తాతలు, నానమ్మల ఓటరు జాబితా వివరాలు సమర్పించాల్సిన అవసరం లేదు. ఈ మేరకు ఫారం-6లో మార్పులు చేసింది. ఇప్పటివరకు కొత్త ఓటరు పేరు ఓటర్ల జాబితాలో చేర్చేందుకు సాధారణ ఫారం-6 సరిపోయేది. అయితే 'సర్' ప్రక్రియ సమయంలో ఫారం-6తో పాటు అదనపు డిక్లరేషన్ తీసుకున్నారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాతో తమ కుటుంబానికి ఉన్న సంబంధాన్ని నిర్ధారించేందుకు తల్లిదండ్రులు లేదా తాతల వివరాలు ఇవ్వాలని అందులో కోరారు. 'సర్' పూర్తయిన రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ అదనపు డిక్లరేషన్ అవసరం ఉండదు. బిహార్, పశ్చిమ బెంగాల్ సహా 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ పూర్తయిందని ఈసీ తెలిపింది. సర్ సమయంలో పేరు జాబితాలో లేని వారు, అలాగే కొత్తగా ఓటు హక్కు పొందిన యువత, తొలిసారి ఓటు వేయబోయే వారు నిరంతర అప్‌డేషన్ ప్రక్రియలో పేర్లు నమోదు చేసుకోవచ్చు.

అయితే 'సర్' ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం ఈ నిబంధన కొనసాగుతుంది. అక్కడ కొత్త ఓటర్లు ఫారం-6తో పాటు 'సర్'కు సంబంధించిన డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది. గత ఓటర్ల జాబితాతో తమ సంబంధాన్ని చూపించే వివరాలను కూడా ఇవ్వాలి. ఫారం-6లో మార్పులపై ఈసీలో విభేదాలు ఉన్నట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అదనపు డిక్లరేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఫారం-6, 'సర్'కు సంబంధించిన నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఏకగ్రీవ నిర్ణయాలేనని ఈసీ స్పష్టం చేసింది. సెప్టెంబర్ 26న విడుదల చేసిన వివరణలో సర్ డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని ఈసీ పేర్కొంది. సర్ పూర్తయిన ప్రాంతాల్లో, అలాగే ఇంకా ప్రారంభం కాని ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్ అవసరం లేదని తెలిపింది. తాజా మార్పుతో సర్ పూర్తయిన రాష్ట్రాల్లో కొత్త ఓటర్లు ఇక సాధారణ ఫారం-6 ద్వారానే నమోదు చేసుకోవచ్చు. అదనంగా కుటుంబానికి సంబంధించిన పాత ఓటర్ల జాబితా వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదు.

# కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ... మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు

సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ

నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య

గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎం



హైదరాబాద్ సింధూరదర్శిని: వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు.

ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు.

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

# ప్రయాణం రద్దయిందా? మీ రైలు టికెట్‌ను మరొకరికి బదిలీ చేయొచ్చు తెలుసా..!

కన్ఫర్మ్ అయిన రైలు టికెట్‌ను ఇతరులకు బదిలీ చేసే అవకాశం - కుటుంబ సభ్యులకు సులువుగా టికెట్ బదిలీ

విద్యార్థులు, వివాహ బృందాలకూ వర్తించే సదుపాయం - ఒక్కసారి మాత్రమే పేరు మార్పునకు అనుమతి

ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్న రైల్వే శాఖ




అత్యవసర కారణాల రీత్యా ప్రయాణాలు రద్దయినప్పుడు, కన్ఫర్మ్ అయిన రైలు టికెట్‌లను క్యాన్సిల్ చేసుకోవడం ప్రయాణికులకు ఆర్థికంగా భారంగా మారుతుంటుంది. ముఖ్యంగా ఛార్జీల రూపంలో కొంత మొత్తాన్ని నష్టపోవాల్సి వస్తుంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు భారతీయ రైల్వే ఒక కీలక వెసులుబాటును కల్పించింది. నిర్ణీత నిబంధనలకు లోబడి, కన్ఫర్మ్ అయిన రిజర్వ్‌ టికెట్‌ను వేరొకరి పేరు మీదకు బదిలీ చేసుకునే అవకాశాన్ని రైల్వే శాఖ అందిస్తోంది. ఈ సదుపాయం ప్రధానంగా కుటుంబ సభ్యులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. తండ్రి, తల్లి, సోదరుడు, సోదరి, కుమారుడు, కుమార్తె, భార్య లేదా భర్త వంటి రక్త సంబంధీకులకు మాత్రమే టికెట్‌ను బదిలీ చేసే అవకాశం ఉంది. ఇందుకోసం రైలు బయలుదేరడానికి కనీసం 24 గంటల ముందు సమీపంలోని రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌లో రాతపూర్వక దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. ఒరిజనల్ టికెట్‌తో పాటు, ఎవరి పేరు మీదకు టికెట్ బదిలీ చేస్తున్నారో వారి గుర్తింపు కార్డు ప్రతిని తప్పనిసరిగా సమర్పించాలి. కుటుంబ సభ్యులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, వివాహ వేడుకలకు వెళ్లే బృందాలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, అధికారిక విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ బదిలీ అవకాశం అందుబాటులో ఉంది. విద్యార్థులు, వివాహ బృందాల ప్రయాణానికి 48 గంటల ముందుగా, ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రభుత్వ ఉద్యోగులు 24 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. అయితే, బృందాల విషయంలో గరిష్ఠంగా 10 శాతం మంది సభ్యులకు మాత్రమే ఈ మార్పునకు అనుమతి ఉంటుంది. ప్రయాణికులు గమనించాల్సిన ముఖ్యమైన విషయమేమిటంటే, ఒక టికెట్‌పై పేరు మార్పు సదుపాయం కేవలం ఒక్కసారి మాత్రమే లభిస్తుంది. ఈ ప్రక్రియను నేరుగా రైల్వే రిజర్వేషన్ కౌంటర్లకు వెళ్లి ఆఫ్‌లైన్ పద్ధతిలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో ఈ సదుపాయం పూర్తిస్థాయిలో అందుబాటులో లేదు. కావున, ప్రయాణికులు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో రైల్వే కార్యాలయాన్ని సంప్రదించడం శ్రేయస్కరం.

# తెనాలి యువకుల కేసులో తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: గోరంట్ల మాధవ్

గుంటూరు, సింధూరదర్శిని: తెనాలిలో నలుగురు దళిత యువకులపై పోలీసులు జరిపిన దాడి ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతిని గురి చేసిందని వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అన్నారు. నలుగురు యువకులను కోర్టు నిర్దోషులుగా తేల్చడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని చెప్పారు. ఈ ఘటనలో బాధితులు ఎదుర్కొన్న అవమానానికి, మానసిక క్షోభకు చంద్రబాబు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. గతేడాది నలుగురు యువకులను పోలీసులు రోడ్డుపై దారుణంగా కొట్టిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని గోరంట్ల మాధవ్ గుర్తుచేశారు. ఈ కేసులో కోర్టు యువకులను నిర్దోషులుగా విడుదల చేయడంతో, ప్రభుత్వం వారిపై తప్పుడు కేసు బనాయించిందని స్పష్టమైందన్నారు. బాధితుల గౌరవానికి, ఆత్మగౌరవానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రజల హక్కులను కాలరాస్తోందని గోరంట్ల మాధవ్ ఆరోపించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత వంటి చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులు, వాటిని పక్కనపెట్టి నారా లోకేశ్ నియంత్రణలో ఉన్న 'రెడ్ బుక్'ను అమలు చేస్తున్నారని విమర్శించారు. కొందరు అధికారులు ప్రభుత్వ పెద్దలకు జీ హుజూర్ అంటూ పోలీస్ శాఖ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# జంక్ ఫుడ్ తింటున్న కూతురు.. ఫేక్ అల్ట్రాసౌండ్‌తో తండ్రి షాక్!

జంక్ ఫుడ్ మాన్పించేందుకు తండ్రి విచిత్ర ప్రయోగం

ఫేక్ అల్ట్రాసౌండ్‌తో కడుపులో పురుగులున్నాయని బెదిరింపు

సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

తండ్రి తీరుపై భిన్నాభిప్రాయాలు.. పెంపకంపై తీవ్ర చర్చ

పిల్లలకు జంక్ ఫుడ్ అలవాటు మాన్పించడానికి ఓ తండ్రి చేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఫేక్ అల్ట్రాసౌండ్ ద్వారా కూతురిని భయపెట్టి ఆ అలవాటును మాన్పించిన ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో, పిల్లల పెంపకంపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అర్చనా సింగ్ అనే ఇన్‌స్టాగ్రామ్ యూజర్ షేర్ చేసిన ఈ వీడియోలో, ఓ తండ్రి తన చిన్నారి కుమార్తె కడుపుపై అల్ట్రాసౌండ్ చేస్తున్నట్లు నటిస్తాడు. ఇందుకోసం లాప్‌టాప్‌కు కనెక్ట్ చేసిన కంప్యూటర్ మౌస్‌ను స్కానర్‌లా ఉపయోగిస్తాడు. లాప్‌టాప్ స్క్రీన్‌పై కడుపులో పురుగులు కదులుతున్నట్లు చూపిస్తూ, జంక్ ఫుడ్ తినడం వల్లే ఇవి వచ్చాయని నమ్మిస్తాడు. దీంతో ఆ చిన్నారి తీవ్రంగా భయపడి, ఏడుస్తూ తల్లి దగ్గరకు పరిగెత్తుతుంది. ఇకపై జంక్ ఫుడ్ తిననని మాట ఇస్తుంది. "తండ్రి చేసిన ఫేక్ అల్ట్రాసౌండ్‌తో కూతురి జంక్ ఫుడ్ అలవాటు ఒక్క దెబ్బతో పోయింది" అని ఈ వీడియోకు క్యాప్షన్ పెట్టారు. ఈ వీడియోపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు ఇది పిల్లలకు మంచి అలవాట్లు నేర్పడానికి ఒక సృజనాత్మక మార్గమని సమర్థించారు. మరికొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పిల్లలను ఉద్దేశపూర్వకంగా భయపెట్టడం సరికాదంటున్నారు. ఇలాంటి మోసపూరిత చర్యలు వారిలో అబద్ధాలు చెప్పే అలవాటును పెంచుతాయన్నారు. మానసికంగా దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని హెచ్చరిస్తున్నారు. "ఆ పాపకు ఓ లాయర్ కావాలి" అని కొందరు, "పిల్లలకు ఏం పెట్టాలనేది పెద్దల బాధ్యత" అని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

# ప్రపంచ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో భారత్ ఎక్కడ?

**ఐఐఎస్సీకి ప్రపంచంలో 254వ ర్యాంకు - టాప్-200లో లేని ఒక్క భారతీయ వర్సిటీ**

**భారత్ నుంచి 143 యూనివర్సిటీలు - సేవితకు 326-350 ర్యాంకు - 501-550 బ్యాండ్‌కు చేరిన కేఐఐటీ**



బెంగళూరులోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్' (ఐఐఎస్సీ) మరోసారి భారతీయ యూనివర్సిటీల్లో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్' (టీహెచ్ఈ) వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో ఐఐఎస్సీ ప్రపంచవ్యాప్తంగా 254వ స్థానాన్ని దక్కించుకుంది. అయితే టాప్-200లో ఒక్క భారతీయ విద్యాసంస్థకూ చోటు దక్కలేదు. ఈసారి టీహెచ్ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి 143 యూనివర్సిటీలు ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే 15 సంస్థలు పెరిగాయి. వరుసగా రెండో ఏడాది ఆసియాలో అత్యధిక యూనివర్సిటీలకు ప్రాతినిధ్యం వహించిన దేశంగా భారత్ నిలిచింది. ఐఐఎస్సీ తర్వాత సేవిత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ 326-350 ర్యాంకింగ్ బ్యాండ్‌లో ఉంది. షూలిని యూనివర్సిటీ 451-500 బ్యాండ్‌లో నిలిచింది. జామియా మిల్లియా ఇస్లామియా, కేఐఐటీ యూనివర్సిటీ 501-550 బ్యాండ్‌లో చోటు సంపాదించాయి. 2026 ర్యాంకింగ్స్‌తో పోలిస్తే సేవిత 351-400 నుంచి 326-350 బ్యాండ్‌కు చేరింది. కేఐఐటీ 601-800 నుంచి 501-550కి వచ్చింది. షూలిని 401-500 నుంచి 451-500 బ్యాండ్‌లో ఉంది. జామియా మిల్లియా ఇస్లామియా 401-500 నుంచి 501-550 బ్యాండ్‌కు వెళ్లింది. ఐఐఎస్సీ గతేడాది 201-250 బ్యాండ్‌లో ఉండగా.. ఈసారి 254వ స్థానంలో నిలిచింది. ఐఐఎస్సీ మొత్తం 57.0 స్కోరు సాధించింది. పరిశోధన వాతావరణంలో 98.0 స్కోరు నమోదు చేసింది. బోధనలో 62.1, పరిశోధన నాణ్యతలో 58.6 స్కోర్లు వచ్చాయి. సేవిత మొత్తం స్కోరు 52.3-53.3 మధ్య ఉంది. టీహెచ్ఈ 2027 ర్యాంకింగ్స్‌లో 118 దేశాలు, ప్రాంతాలకు చెందిన 2,297 యూనివర్సిటీలు ఉన్నాయి. ఆసియా నుంచి 1,000కుపైగా యూనివర్సిటీలు ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది ఈ సంఖ్య 929. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ మొదటి స్థానాన్ని దక్కించుకుంది. వరుసగా 11వ ఏడాది ఆక్స్‌ఫర్డ్ టాప్‌లో నిలిచింది. ఎంఐటీ రెండో స్థానంలో, ప్రిన్స్‌టన్-స్టాన్‌ఫోర్డ్ సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాయి. కేంబ్రిడ్జ్ ఐదో స్థానంలో నిలిచింది.

# రాజధాని లేని దేశం.. ప్రపంచంలో ఇదొక్కటే!

**ప్రపంచంలో అధికారిక రాజధాని లేని ఏకైక దేశం నౌరు - పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న ఓ చిన్న ద్వీప దేశమిది**

**ప్రభుత్వ కార్యాలయాలన్నీ యారెన్‌లో కేంద్రీకృతం - అందుకే అనధికారిక రాజధానిగా యారెన్**

**దేశం చాలా చిన్నది కావడమే దీనికి ప్రధాన కారణం**

ప్రతి దేశానికి ఓ రాజధాని నగరం ఉంటుంది. ప్రభుత్వ పరిపాలన, రాజకీయ కార్యకలాపాలకు అది కేంద్రంగా పనిచేస్తుంది. కానీ ప్రపంచ పటంలో అధికారికంగా రాజధాని అంటూ ఏదీ లేని ఒకే ఒక్క స్వతంత్ర దేశం ఉంది. అదే పసిఫిక్ మహాసముద్రంలోని 'నౌరు'. ఈ ప్రత్యేకత కారణంగా నౌరు భౌగోళిక రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన అంశంగా నిలిచింది. పసిఫిక్ మహాసముద్రం మధ్యలో ఉండే ఈ చిన్న ద్వీప దేశం 1968లో స్వాతంత్ర్యం పొందింది. ఇది భూవైశాల్యం, జనాభా పరంగా ప్రపంచంలోని అత్యంత చిన్న దేశాలలో ఒకటి. దీని మొత్తం విస్తీర్ణం కేవలం 21 చదరపు కిలోమీటర్లు మాత్రమే. ఈ దేశంలో సంప్రదాయ నగరాలు లేదా పెద్ద పట్టణ కేంద్రాలు లేవు. బదులుగా, ద్వీపాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాలుగా విభజించారు. అయితే, ప్రభుత్వ కార్యకలాపాలు ఎక్కడ నుంచి జరుగుతాయి అనే ప్రశ్న తలెత్తుతుంది. దేశంలోని



పార్లమెంట్, ప్రధాన ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు ద్వీపం యొక్క దక్షిణ భాగంలో ఉన్న యారెన్ జిల్లాలో ఉన్నాయి. పరిపాలన అంతా ఇక్కడి నుంచే సాగుతుండటంతో యారెన్‌ను సాధారణంగా 'డీ ఫ్యాక్టో' రాజధానిగా (అనధికారిక రాజధాని) వ్యవహరిస్తారు. కానీ, దేశ రాజ్యాంగంలో గానీ, చట్టపరంగా గానీ యారెన్‌ను అధికారిక రాజధానిగా ఎన్నడూ ప్రకటించలేదు. అసలు రాజధానిని ఎందుకు ప్రకటించలేదు అనే ప్రశ్నకు సమాధానం దాని పరిమాణంలోనే ఉంది. దేశం చాలా చిన్నది కావడం వల్ల, ప్రత్యేకంగా ఒక నగరాన్ని రాజధానిగా గుర్తించాల్సిన అవసరం రాలేదు. ద్వీపంలోని నివాస ప్రాంతాలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఉంటాయి, ప్రదేశాల మధ్య దూరం చాలా తక్కువ. ఈ కారణంగా రోజువారీ పరిపాలనకు అధికారిక రాజధాని లేకపోవడం పెద్ద అడ్డంకిగా మారలేదు. ఈ విధంగా రాజకీయ భౌగోళిక శాస్త్రంలో నౌరు ఒక ప్రత్యేకమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఒక సార్వభౌమ దేశం సంప్రదాయబద్ధమైన, అధికారికంగా పేరు పెట్టిన రాజధాని లేకుండా కూడా సమర్థవంతంగా పనిచేయగలదని ఇది నిరూపిస్తుంది.

## యూపీ పోలీసులను రద్దు చేసి.. అన్ని కేసులు సీబీఐకి అప్పగిస్తాం

**సుప్రీంకోర్టు ఆగ్రహం**

**యూపీ పోలీసుల దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం**

**నిందితుడు దొరికినా గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదుపై ప్రశ్నలు**

**సంబంధిత అధికారి వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం**

ఉత్తరప్రదేశ్ పోలీసుల దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అవసరమైతే యూపీ పోలీసు విభాగాన్నే రద్దు చేసి, రాష్ట్రంలోని అన్ని కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక క్రిమినల్ కేసులో పోలీసులు అనుసరిస్తున్న పక్షపాత వైఖరిని గమనించిన న్యాయస్థానం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవాలతో కూడిన ధర్మాసనం ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది. తనపై దాడికి యత్నించిన ఒక మోటార్ సైకిలిస్టును పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే, వారు మాత్రం గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంపై యూపీ పోలీసులు దాఖలు చేసిన అఫిడవిట్‌పై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "నిందితుడిని ఘటనా స్థలంలోనే పట్టుకున్నప్పుడు, గుర్తుతెలియని వ్యక్తిపై ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు? ఇలా చేస్తే ప్రజలకు పోలీసులపై నమ్మకం ఎలా ఉంటుంది?" అని ధర్మాసనం ప్రశ్నించింది. "మీ ప్రతి పనిలో ఒక అజెండా కనిపిస్తోంది. ఈ అసంబద్ధతకు ఎక్కడో ఒకచోట అడ్డుకట్ట పడాలి. యూపీ పోలీసులను రద్దు చేసి, అన్ని కేసులను సీబీఐకి అప్పగించడమే మేలు" అని తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈ కేసులో పోలీసులు వ్యవహరించిన తీరుపై సరైన వివరణతో మరో అఫిడవిట్ దాఖలు చేయాలని, తదుపరి విచారణకు సంబంధిత పోలీస్ అధికారి వ్యక్తిగతంగా హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## నీళ్ల మీదే ఊరు.. నేల మీద ఒక్క ఇల్లు కూడా ఉండదు..

**200 ఏళ్ల కిందట మొదలైన వింత కథ!**

**థాయ్‌లాండ్‌లో సముద్రంపై నిర్మించిన కో పన్యీ తేలియాడే గ్రామం**

**భూమి కొనే హక్కు లేకపోవడంతో శతాబ్దాల క్రితం దీన్ని నిర్మించిన మత్స్యకారులు**

**ఇక్కడ ఇళ్లు, స్కూల్, మసీదు, ఫుట్‌బాల్ గ్రౌండ్ అన్నీ నీళ్లపైనే**

**ఒకప్పుడు చేపల వేటే జీవనాధారం, ఇప్పుడు పర్యాటకంతో అభివృద్ధి**

**మానవ సంకల్పానికి, ప్రకృతితో సహజీవనానికి ఈ గ్రామం ఒక ప్రతీక**



ప్రపంచంలో ఎన్నో వింతలు, విశేషాలు ఉంటాయి. కొన్ని మన ఊహకు కూడా అందవు. అలాంటి ఓ విచిత్రమైన గ్రామమే థాయ్‌లాండ్‌లోని 'కో పన్యీ'. ఈ గ్రామం భూమిపై కాదు, పూర్తిగా సముద్రంపైనే నిర్మితమైంది. చుట్టూ సున్నపురాతి కొండల మధ్య, ఫాంగ్ న్గా బే సముద్ర జలాలపై తేలుతూ కనిపించే ఈ గ్రామానికి ఓ ఆసక్తికరమైన చరిత్ర ఉంది. ఇక్కడి ప్రజలు నేలను కాదని నీటిపై జీవించడానికి బలమైన కారణమే ఉంది. దాదాపు రెండు శతాబ్దాల క్రితం ఇండోనేషియాకు చెందిన కొందరు మత్స్యకారులు చేపల వేట కోసం ఈ ప్రాంతానికి వలస వచ్చారు. అయితే, ఆ కాలంలో థాయ్‌లాండ్‌లో విదేశీయులు భూమిని కొనుగోలు చేయడానికి చట్టపరమైన అనుమతులు ఉండేవి కావు. ఈనిబంధన వారి జీవనానికి పెద్దఅడ్డంకిగా మారింది. కానీ, వాళ్లు వెనకడుగు వేయలేదు. సముద్ర గర్భంలో లోతు తక్కువగా ఉన్న చోట చెక్క దుంగలను పాతి, వాటిపై ఇళ్లను నిర్మించుకోవడం ప్రారంభించారు. అలా చిన్నగా మొదలైన ఈ ఆవాసం, క్రమంగా వందలాది కుటుంబాలు నివసించే పూర్తి స్థాయి గ్రామంగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం కో పన్యీలో అనేక కుటుంబాలు స్థిర నివాసం ఏర్పరుచుకున్నాయి. ఈ గ్రామంలో భూమిపై ఉండే సాధారణ గ్రామంలో లభించే అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. పిల్లల కోసం ఒక పాఠశాల, ప్రార్థనల కోసం మసీదు, వైద్య సేవలకు ఆరోగ్య కేంద్రం, నిత్యావసరాల కోసం దుకాణాలు, పర్యాటకుల కోసం రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా నీటిపై తేలియాడే ఫుట్‌బాల్ ఫీల్డ్ ఈ గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. గ్రామస్థులు ఇప్పటికీ చేపల వేటను ప్రధాన వృత్తిగా కొనసాగిస్తున్నారు. అయితే, కాలక్రమేణా పర్యాటకం ఒక ముఖ్యమైన ఆదాయ వనరుగా మారింది. ఈ గ్రామం ప్రత్యేకతను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడి ప్రజలు పడవలపై, చెక్క వంతెనలపై ప్రయాణిస్తూ తమ దైనందిన జీవితాన్ని గడుపుతున్నారు. తమ సంప్రదాయాలను, వారసత్వాన్ని కాపాడుకుంటూనే ఆధునిక ప్రపంచంతో కలిసి జీవిస్తున్నారు. ఒకప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో పుట్టిన ఈ గ్రామం, ఈనాడు మానవ సంకల్పానికి, ప్రకృతితో మమేకమై జీవించడానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోంది.




## ఓపెనింగ్ నుంచి నాలుగో స్థానానికి..

**కొత్త సవాళ్లపై గైక్వాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు ప్రత్యేక సవాళ్లున్నాయన్న గైక్వాడ్**

**నాలుగో స్థానంలో స్ట్రైక్ రొటేషన్ కీలకమని వ్యాఖ్య**

**సుదీర్ఘ విరామం తర్వాత ఆడితే ఒత్తిడి సహజమన్న గైక్వాడ్**

**భవిష్యత్తు గురించి కాకుండా ప్రస్తుత అవకాశంపైనే దృష్టి పెట్టానని వెల్లడి**

**భారత్ తరపున ఆడే ప్రతి అవకాశాన్ని ఆస్వాదిస్తానని వ్యాఖ్య**

అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగడం కొంత ఒత్తిడికి గురిచేస్తుందని టీమిండియా బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు. ఓపెనర్‌గా ఆడటానికి, మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేయడానికి చాలా తేడా ఉంటుందని చెప్పాడు. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో ఆడేటప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుందని వివరించాడు. రెండో వన్డేకు ముందు ప్రసారకర్తలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు.

### మిడిలార్డర్‌లో ప్రత్యేక సవాళ్లు

తాను ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 100కు పైగా ఇన్నింగ్స్‌లు ఓపెనర్‌గా ఆడినట్లు గైక్వాడ్ తెలిపాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేసేటప్పుడు సింగిల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేయడం కీలకమని పేర్కొన్నాడు. పవర్‌ప్లేలో ఫీల్డర్లు లోపల ఉండటంతో బౌండరీలు సాధించడం సులభమవుతుందని, మిడిలార్డర్‌లో మాత్రం పరిస్థితులను బట్టి సరైన షాట్లు ఎంచుకోవాల్సి ఉంటుందని చెప్పాడు. తన బలాలపై నమ్మకంతో ఆడటమే ముఖ్యమని అభిప్రాయపడ్డాడు.

### సుదీర్ఘ విరామంతో ఒత్తిడి

దక్షిణాఫ్రికాపై 2025 డిసెంబరులో సెంచరీ చేసిన తర్వాత పలు మ్యాచ్‌లు ఆడినట్లు గైక్వాడ్ తెలిపాడు. ఐపీఎల్‌తో పాటు భిన్నమైన పరిస్థితుల్లో, వేర్వేరు స్థానాల్లో బ్యాటింగ్ చేసినట్లు చెప్పాడు. చాలా కాలం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చినప్పుడు సహజంగానే కొంత ఆందోళన ఉంటుందని పేర్కొన్నాడు. తిరువనంతపురంలో జరిగిన గత మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించగా.. గైక్వాడ్ 13 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో క్రీజులో కొంతసేపు గడపడం తనకు ఉపయోగపడిందని తెలిపాడు.

### అవకాశం వచ్చినప్పుడల్లా సత్తా చాటడమే..

జాతీయ జట్టులో ఆడే అవకాశాలు అప్పుడప్పుడు మాత్రమే వస్తున్నా.. భవిష్యత్తు గురించి అతిగా ఆలోచించకుండా ప్రస్తుత అవకాశంపై దృష్టి పెట్టాలని గైక్వాడ్ చెప్పాడు. భారత్ తరపున ఆడే అవకాశం రావడమే గొప్ప విషయమని, ఆ సమయంలో తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యమని స్పష్టం చేశాడు. కొన్నిసార్లు అవకాశాలపై అనిశ్చితిని జీర్ణించుకోవడం కష్టమైనప్పటికీ, దేశం తరపున ఆడటాన్ని ఆస్వాదించాలని పేర్కొన్నాడు.

## ఆసియా క్రీడల్లో ఆర్చర్ చికితకు ఒకేరోజు రెండు స్వర్ణాలు..

**సీఎం రేవంత్ రెడ్డి అభినందన**

**ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చర్ చికితకు రెండు స్వర్ణాలు**

**చికితను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంస**

**ఈ విజయంతో 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన చికిత**

**పెద్దపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారిణి చికిత**



హైదరాబాద్, సింధూరదర్శిని: ఆసియా క్రీడల్లో ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి సత్తా చాటిన తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితా రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తన అద్భుత విజయంతో చికిత తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని, రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని కొనియాడారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేస్తూ, చికిత పట్టుదల, నిరంతర సాధన, దృఢ సంకల్పం యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఆమె ప్రతిభను గుర్తించి వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన చికిత.. ఆసియా క్రీడల్లో కాంపౌండ్ ఉమెన్స్ టీమ్, మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా, మిక్స్‌డ్ టీమ్‌లో తన భాగస్వామి సాహిల్ జాదవ్‌తో కలిసి సాధించిన ఈ విజయంతో ఆమె 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం విశేషం. ఈ విజయం తెలంగాణ క్రీడా రంగంలో నూతనోత్సాహాన్ని నింపింది.

# సినిమా న్యూస్



సంయుక్త మీనన్ హై-ఫ్యాషన్ లుక్ హుందాతనాన్ని మరియు గ్లామర్‌ను ప్రతిబింబిస్తోంది. వెనుక భాగం ఆకర్షణీయంగా తెరిచి ఉండి, మెరిసే అలంకరణలు మరియు సున్నితమైన పూసల పనితనంతో కూడిన 'బీజ్' (లేత గోధుమ రంగు) గౌన్‌లో హుందాగా పోజిస్తూ దిగిన ఒక ఆకట్టుకునే ఫోటోను సంయుక్త మీనన్ ఇటీవల పంచుకున్నారు.









## 'వారణాసి'తో తెలుగు బాక్సాఫీస్‌కు కొత్త బెంచ్‌మార్క్!

రాజమౌళి సినిమా రిలీజ్‌కు ఇంకా టైమ్ ఉన్నా 'వారణాసి' బిజినెస్ లెక్కలు మాత్రం ఇప్పటికే టాలీవుడ్‌లో పెద్ద టాపిక్‌గా మారుతున్నాయి. మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ రూ.270 కోట్లకు పైగా వెళ్లే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. కొన్ని ట్రేడ్ రిపోర్ట్స్ అయితే ఈ లెక్క ఇంకా పైకి వెళ్లొచ్చని చెబుతున్నాయి. దసరా తర్వాత ఏరియాల వారీ డీల్స్‌పై పూర్తి క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందట. ఈ నంబర్ ఎందుకు అంత పెద్దదంటే.. 'RRR' తెలుగు రాష్ట్రాల ప్రీ రిలీజ్ బిజినెస్ దాదాపు రూ.224 కోట్ల వరకు వెళ్లింది. 'పుష్ప 2' విషయంలో ట్రేడ్ లెక్కలు రూ.213 నుంచి రూ.220 కోట్ల మధ్య ఉన్నాయి. ఇప్పుడు 'వారణాసి' రూ.270 కోట్ల మార్క్ అంటే మామూలు విషయం కాదు. టాలీవుడ్ మార్కెట్ వాల్యూ మరో 50 కోట్ల వరకు ఎక్కువ రేంజ్‌లోకి వెళ్లినట్టే. అదే జరిగితే తెలుగు మార్కెట్‌లో కొత్త బెంచ్‌మార్క్ పడినట్టే. అయితే బిజినెస్ లెక్కల కంటే ఆ సినిమాలు చివరకు ఎంత తెచ్చాయన్నది ఇంకా ఇంట్రెస్టింగ్. 'RRR' తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ రన్‌లో సుమారు రూ.269.8 కోట్ల షేర్ సాధించింది.

'పుష్ప 2' కూడా సుమారు రూ.213 కోట్ల షేర్ వరకు వెళ్లింది. ఇప్పుడు 'వారణాసి' బిజినెస్‌నే రూ.270 కోట్లకు పైగా పెట్టుకుంటే, బయ్యర్లు సేఫ్ కావాలంటే ఇక్కడ ఇప్పటివరకు చూసిన రికార్డ్ షేర్‌ను కూడా దాటాల్సిన పరిస్థితి వస్తుంది. అందుకే ఈసారి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నడూ చూడని నెంబర్స్ రావొచ్చనే అంచనాలు మొదలయ్యాయి. మహేష్ బాబు మార్కెట్‌కు రాజమౌళి బ్రాండ్ కలవడం ఈ లెక్కలకు అసలు బలం. 'RRR' తర్వాత రాజమౌళి పేరు ఇండియా దాటి ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కూడా బలంగా వెళ్లింది. మహేష్‌కు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బేస్ గురించి చెప్పక్కర్లేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌కు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ లాంటి పేర్లు కూడా చేరడంతో 'వారణాసి' మొదటి నుంచే పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా నిలబడుతోంది. మరోవైపు భారీ రేట్లకు రైట్స్ తీసుకునే బయ్యర్లకు మొదటి వీకెండ్ ఓపెనింగ్స్ మాత్రమే సరిపోవు. రూ.270 కోట్లకు పైగా బిజినెస్ జరిగితే సినిమా లాంగ్ రన్‌లో కూడా అదే స్థాయి ఊపు చూపించాల్సి ఉంటుంది. టికెట్ రేట్లు, అదనపు షోలు, హాలిడే అడ్వాంటేజ్, రిపీట్ ఆడియన్స్.. అన్నీ కలిసి వస్తేనే ఆ రేంజ్ రికవరీ సాధ్యమవుతుంది. అందుకే ఈ బిజినెస్ నెంబర్ రికార్డ్‌తో పాటు పెద్ద టార్గెట్‌ను కూడా తీసుకొస్తోంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి పూర్తి స్థాయి ప్రమోషన్ కూడా మొదలుకాలేదు. రిలీజ్‌కు ఇంకా 6 నెలలు ఉండగానే తెలుగు రైట్స్ కోసం ఇంత పెద్ద లెక్కలు తిరుగుతున్నాయంటే, రిలీజ్ దగ్గరికి వచ్చేసరికి హైప్ ఇంకెక్కడికి వెళ్తుందన్నది చూడాలి.



## 40 రోజుల్లో రామాయణ.. ఇప్పుడు కావాల్సింది ఆ ఒక్కటే..

రణబీర్ కపూర్, సాయి పల్లవి, యష్.. ఒకే సినిమాలో ఇంతటి స్టార్ కాంబినేషన్ అంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీనికి తోడు భారతీయ ఇతిహాస కథ. భారీ నిర్మాణం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్. ఇవన్నీ రామాయణపై మొదటి నుంచే హైప్ పెంచాయి. కానీ ఇప్పుడు సినిమా ముందు ఉన్న అసలు ఛాలెంజ్ వేరు. అంచనాలను అలాగే ఉంచడం కాకుండా మరింత పెంచడం! ఒక పెద్ద సినిమా విడుదలకు దగ్గరవుతున్న కొద్దీ ప్రేక్షకుల్లో దాని గురించి రోజూ ఏదో ఒక చర్చ ఉండాలి. ముఖ్యంగా రామాయణ లాంటి సినిమాకు ఇది ఇంకా అవసరం. ఎందుకంటే స్టోరీ అందరికీ తెలిసిందే. మరి కొత్తగా ఏం చూపించబోతున్నారనేదే అసలు క్యూరియాసిటీ. అందుకే ఇప్పుడు ఒక్క అదిరిపోయే అప్డేట్ వస్తే పరిస్థితి ఒక్కసారిగా మారొచ్చు. అది కొత్త పాట కావచ్చు. ఒక పవర్ ఫుల్ క్యారెక్టర్ గ్లింప్స్ కావచ్చు. సినిమాలోని భారీ యాక్షన్ వరల్డ్ ను పరిచయం చేసే వీడియో కావచ్చు. ఏదైనా సరే.. ప్రేక్షకుడు 'ఇది థియేటర్ లో చూడాల్సిందే అనుకునేలా ఉండాలి. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హైప్ తీసుకొచ్చింది. కానీ ఇప్పుడు కావాల్సింది మాత్రం మరో స్థాయి ఇంపాక్ట్. సోషల్ మీడియాలో కొన్ని గంటలు ట్రెండ్ అవ్వడం కంటే.. ప్రేక్షకులు ఒకరి నుంచి మరొకరికి సినిమా గురించి మాట్లాడుకునేంత కంటెంట్ అవసరం. ఇక్కడ రామాయణకు ఉన్న మరో స్ట్రెంత్ దాని క్యాస్టింగ్. రణబీర్ కపూర్ రాముడిగా ఎలా కనిపించబోతున్నాడనే ఆసక్తి ఒకవైపు ఉంటే.. సాయి పల్లవి సీతగా ఎలా కనిపించనుందనే క్యూరియాసిటీ మరోవైపు ఉంది. ఇక యష్ రావణుడిగా ఎలా ఉంటాడనే ప్రశ్నకు ఇప్పటికే స్పెషల్ క్రేజ్ ఉంది. ఆ ముగ్గురి రోల్స్ కు సంబంధించిన కంటెంట్ ను ఒక్కొక్కటిగా బయటకు తీస్తేనే ప్రమోషన్లలో మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఒకేసారి అన్నింటినీ చూపించడం కంటే.. ప్రతి అప్డేట్ ను ఒక ఈవెంట్ లా మార్చడం సినిమాకు యూజ్ అవ్వొచ్చు. అయితే ఇక్కడ మరో విషయం కూడా మెయిన్. రామాయణ స్టోరీని కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ తెలిసిన స్టోరీని స్క్రీన్ పై ఎంత కొత్తగా చూపించబోతున్నారో చూపించాలి. ప్రేక్షకులకు కథ తెలియొచ్చు.. కానీ ఆ వరల్డ్ ఎలా ఉంటుందో తెలియదు. అదే విషయాన్ని ప్రమోషన్స్ లో స్ట్రాంగ్ గా చూపించగలిగితే ఆసక్తి పెరగొచ్చు. ఇంకా నలభై రోజుల సమయం ఉంది. అందుకే ఒక్క స్ట్రాంగ్ అప్డేట్ తో సోషల్ మీడియాను షేక్ చేయడం, దాని తర్వాత వరుసగా క్యారెక్టర్లు, పాటలు, మేకింగ్ కంటెంట్ తో బజ్ ను కొనసాగించడం.. ఇలా ప్లాన్ చేస్తే ప్రతి వారం రామాయణ పేరే వినిపించేలా చేయొచ్చు. భారీ సినిమా కావడం ఒక ఎత్తు.. భారీ సినిమాగా ప్రేక్షకుల మైండ్‌లో నిలవడం మరో ఎత్తు. రామాయణకు ఇప్పుడు కావాల్సింది ఆ ఒక్క బిగ్ మూమెంటే.

## ముగ్గురు బ్యూటీలతో వెంకీ మామ..

టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో రూపొందుతున్న ఆదర్శ కుటుంబం - హౌస్ నంబర్ 47 మూవీపై ఆడియన్స్ లో ఇప్పటికే హైప్ నెలకొంది. టీజర్ తో ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా సినిమాపై అంచనాలు పెంచిన టీమ్.. ఇప్పుడు ఫస్ట్ సింగిల్ నారాయణమ్మతో మాస్ టచ్ చూపించింది. నారాయణమ్మ అంటూ సాగే ఆ సాంగ్ ను లేటెస్ట్ గా మూవీ టీమ్ రిలీజ్ చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన ఆ పాటను ప్రభ, రామ్ మిరియాల ఎనర్జిటిక్ గా ఆలపించారు. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించారు. పాటను చూస్తుంటే ఫెస్టివల్ ఎన్విరాన్మెంట్ ను తలపించేలా సందడిగా షూట్ చేసినట్లు కనిపిస్తోంది. అయితే ఆ సాంగ్ లో వెంకటేష్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లు సందడి చేశారు. శ్రీనిధి శెట్టి, డింపుల్ హయాతి, నివేదా పేతురాజ్ తమ డ్యాన్స్ తో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. ముఖ్యంగా డింపుల్ హయాతి తన వైబ్రెంట్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకున్నారని చెప్పాలి. వెంకీ మామ కూడా ముగ్గురు బ్యూటీలతో కలిసి స్టెప్పులు వేయడం సాంగ్ కు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఇక నారాయణమ్మ పాట రెగ్యులర్ పార్టీ సాంగ్ తరహాలో సాగుతుంది. తమన్ ఇచ్చిన బీట్ కు తగ్గట్టుగా వెంకటేష్, హీరోయిన్ల డ్యాన్స్ ప్లాన్ చేశారు. అయితే ఫ్యామిలీ స్టోరీతో తెరకెక్కుతున్న సినిమాలో ఇలాంటి మాస్ సాంగ్ ఉండటం ఇంట్రెస్ట్ ను పెంచుతోంది. పాటలో కనిపించే సందడి, డ్యాన్స్ స్టెప్పులు సినిమా పూర్తిగా సీరియస్ గా కాకుండా ఎంటర్టైన్మెంట్ కు ఇంపార్టెన్స్ ఇస్తుందని క్లియర్ గా చెబుతోంది. ఇటీవల రిలీజ్ అయిన ఆదర్శ కుటుంబం టీజర్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా వెంకటేష్ కనిపించబోతున్నట్లు టీజర్ ద్వారా చూపించారు. కుటుంబం చుట్టూ సాగే కథలో ఎంటర్టైన్మెంట్ తోపాటు ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. టీజర్ డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో 20 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించినట్లు మూవీ టీమ్ తెలిపింది. ఇక'ఆదర్శ కుటుంబం మూవీలో వెంకటేష్ కు జోడీగా యంగ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, డింపుల్ హయాతి, పూజిత పొన్నాడ, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వం వహిస్తుండగా, హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్. రాధాకృష్ణ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు టీజర్ తో కథపై ఇంట్రెస్ట్ పెంచిన ఆదర్శ కుటుంబం మూవీ టీమ్.. నారాయణమ్మ పాటతో మ్యూజికల్ జర్నీని మొదలుపెట్టింది. వెంకటేష్, ముగ్గురు బ్యూటీల సందడి సినిమాకు ఎంతవరకు ప్లస్ అవుతుందో తెలియాలంటే అక్టోబర్ 9వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.




Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662